క్లుప్తంగా

డీఎన్నార్ కళాశాల వ్యవస్థాపక దినోత్సవం

సాక్షి, భీమవరం: దంతులూరి నారాయణరాజు కళాశాల 78 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని స్థానిక డీఎన్నార్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించారు. కళాశాల వ్యవస్థాపకుడు దంతులూరి నారాయణరాజు విగ్రహానికి పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు గోకరాజు వెంకట నరసింహరాజు, గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు) పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎస్ శాంత కుమారి, వైస్ ప్రెసిడెంట్ జి.పాండు రంగరాజు, జాయింట్ సెక్రటరీ కె.రామకృష్ణంరాజు, అసిస్టెంట్ సెక్రటరీ కె.శివరామరాజు, పాలకవర్గ సభ్యులు నంద్యాల మధన్ మోహన్ లచ్చిరాజు, మంతెన వెంకట కృష్ణంరాజు పాల్గొన్నారు.

ఘనంగా వంగవీటి జయంతి

సాక్షి, భీమవరం: వంగవీటి మోహనరంగా 76వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక రాధా-రంగా మిత్ర మండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. తాలూకాఫీసు వద్ద ఉన్న రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో బొర్రా బాలాజీ దాస్, ఆగిశెట్టి సిద్ధి, ఆదిమూల మూర్తి, కానూరి రమేష్, బోణం చిరంజీవి, యర్రంశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరంలో..

వీరవాసరం: వంగవీటి మోహన్ రంగ 76వ జయంతి సందర్భంగా వీరవాసరం మండల కాపు సంక్షేమ సేన ఆధ్వర్యంలో జయంత్యుత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక తూర్పు చెరువు సెంటర్ లో ఉన్న రంగా విగ్రహం వద్ద కాపు సంక్షేమ సేన రాష్ట్ర కార్యదర్శి గుండా రామకష్ణ మాట్లాడుతూ వంగవీటి మోహన రంగం ఆశయాల సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీరామచంద్రమూర్తి (రాము), గ్రంధి రాంప్రసాద్, కాటం సుఖంత్, కామ్మి శెట్టి సాయిబాబు, మొఖామట్ల దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

పాలకోడేరు: ప్రభుత్వ పథకాల ద్వారా విద్యార్థులకు, చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పోషకాలతో కూడిన నాణ్యమైన భోజనం అందించడంలో నిర్వాహకులు రాజీ పడకూడదని ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ సభ్యురాలు డి. దేవి అన్నారు. మండలంలోని పెన్నాడ గ్రామంలో మంగళవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. అనంతరం స్టాకు రిజిస్టర్లు పరిశీలించారు. ఆమె వెంట పీహెచ్‌సీ వైద్యాధికారి జి. లీలాలక్ష్మి, మధ్యాహ్న భోజన పథకం జిల్లా కోఆర్డినేటర్ కె.కృష్ణారావు, సీడీపీవో వాణి విజయరత్నం తదితరులు ఉన్నారు.

దివ్యాంగులకు కిట్ల పంపిణీ

సాక్షి, భీమవరం: దివ్యాంగుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అందచేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పి.శ్యామ్ సుందర్ తెలిపారు. పట్టణంలోని జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో భీమవరం అర్బన్, రూరల్, పాలకోడేరు, ఉండి, ఆకివీడు, వీరవాసరం, కాళ్ల మండలాలకు చెందిన దివ్యాంగులకు టీఎల్ఎం కిట్లను పంపిణీ చేశారు. భవిత సెంటర్లలో శిక్షణ అనంతరం విద్యార్థులకు తల్లిదండ్రులు ఇంటి వద్ద ఈ కిట్ల ద్వారా అవగాహన కల్పించేందుకు వీలు ఉంటుందన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు

భీమవరం(ప్రకాశం చౌక్): జిల్లా కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతిని ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల సత్య సుధామ, పొన్నమండ బాలకృష్ణ, డాక్టర్ చీకటమిల్లి మంగరాజు, తెన్నేటి జగజ్జీవన రావు, సింగం త్రిమూర్తులు, సిహెచ్ వి.ఆర్ భరత్, తోటకూర వెంకట సుబ్బరాజు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలను, పుష్ప గుచ్ఛాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.

న్యాయవాదుల నిరసన

సాక్షి, భీమవరం: అపరిష్కృతంగా ఉన్న న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా మంగళవారం ఐఏఎల్, భీమవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఐఏఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు మాట్లాడుతూ న్యాయవాదులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ ఎం.రమణారావు, కార్యదర్శి పాకా రమేష్, ఐఏఎల్ కార్యదర్శి వై.న్యూటన్, కాస్ట్రో, వైవీ ఆనంద్ పాల్గొన్నారు.

ఇంటి వద్ద కూరగాయలు పండించుకోవాలి

వీరవాసరం: ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద కూరగాయలు ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో పండించుకుని కషాయాలు తయారు చేసుకుని కూరగాయలు పండించుకోవాలని ప్రకృతి వ్యవసాయం జిల్లా కో ఆర్డినేటర్ అరుణ కుమారి సూచించారు. మండలంలోని నౌడూరులో ఉన్న ఆర్‌బీకే వద్ద డ్వాక్రా మహిళలకు కిచెన్ గార్డెన్ విత్తనాలు ప్యాకింగ్ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంసీఆర్పీ అశోక్ కుమార్, మండల ఇన్‌చార్జిలు దేవి నాగరాజు, వినోద్ కుమార్, వీఏఏ రాహుల్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): అర్హత కలిగిన ప్రతి ఒకరికి సంక్షేమ పథకాలు చేరాలని లక్ష్యంతో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష పథకం అద్భుతమైన పథకం అని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మంగళరం భీమవరం పట్టణంలోని 15,2 వార్డుల్లో జరిగిన సురక్ష సభలలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు వివిధ రకాల సరిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల చదువులకు సంబంధించి ముందుగానే అన్ని సర్టిఫికెట్లను కూడా సిద్ధం చేసుకునే విధంగా జగనన్న సురక్ష పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ నెల 28వ వరకూ అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రజలకు మేలు జరిగే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పని చేస్తుంటే, ప్రజలకు మేలు జరగకుండా అడ్డుకోవాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో కోడే యుగంధర్, ముద్దల కరణ్‌కుమార్,పాలవెల్లి మంగ,పేరిచర్ల సత్యనారాయణరాజు,కందికట్ల ఎడ్వార్డ్, నక్కా ఆశోక్,పసలగాంధీ,నాచు పాపాయ్య, రేలంగి శ్రీనివాస్, నందమూరి ఆంజనేయులు,నల్లం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చినఅమిరంలో...

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటిముంగటకే అందుతున్నాయని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలోని చినఅమిరం గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు వివిధ సర్టిఫికేట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకం ద్వారా అందిస్తున్న జనన, మరణ, కుల, ఆదాయ రేషన్ తదితర ధ్రువీకరణ పత్రాలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఎంతగానో ఉపయోగ పడతాయని వాటిని భద్రపరుచుకోవాలన్నారు. ఆర్డీఓ దాసి రాజు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 1864 మంది దరఖాస్తు దారులకు వివిధ సర్టిఫికేట్లు అందించామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఛాంబర్ సంఘం అధ్యక్షుడు పేరిచర్ల విజయనరసింహరాజు, తహసీల్దార్ వై.రవికుమార్, ఎంపీడీఓ వెంకట లక్ష్మి, ఏఎమ్‌సీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, కొట్టి కుటుంబరావు, మాజీ సర్పంచ్ గొట్టుముక్కల సత్యనారాయణరాజు (ధర్మరాజు) పాల్గొన్నారు.

వీరవాసరంలో..

వీరవాసరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నవరత్న పథకాలను అమలు చేయడంతో పాటు, ఎంతో అద్భుతమైన పథకమైన జగనన్న సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. జగనన్న సురక్ష పథకం లో భాగంగా మంగళవారం వీరవాసరం మండలంలోని మడుగు పోలవరం గ్రామాల్లో జరిగిన సురక్ష సభలల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, వైసీపీ మండల కన్వీనర్ గూడూరి ఓంకార్, గొలగాని సత్యనారాయణ, మానుకొండ ప్రదీప్‌కుమార్, జొన్నల రాధాకృష్ణ, మల్లుల పాటియ్య, బండి బాలాజీ, మేడిద సుందర రాజు,వెంకటేష్ పాల్గొన్నారు. అలాగే బాలేపల్లి గ్రామ సచివాలయంలో ముఖ్యమంత్రి జగన్ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన జగనన్న సురక్ష శిబిరం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఒ.జ్యోతి, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ , వీరవాసరం మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గూడూరు ఓంకార్, సర్పంచ్ ఎర్రంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

పాలకోడేరు: జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సంక్షేమ పథకాలు పొందేవారు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో దాసి రాజు అన్నారు. పాలకోడేరు, మోగల్లు గ్రామ సచివాలయాల్లో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ దేవరకొండ అఖిల, ఎంపీడీవో ఎస్. మురళీగంగాధరరావు, ఉప తహసీల్దార్ సూర్యనారాయణరాజు, ఆర్ ఐ నాగభూషణం నాయుడు పంచాయతీ కార్యదర్శులు వెంకటరాజు, రమాలీల పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ద్వారా ప్రజ సమస్యలకు పరిష్కారం

కాళ్ల: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం దొరుకుతుందని పెద అమీరం గ్రామ సర్పంచ్ డొక్కు సోమేశ్వర రావు, కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయ రామ కృష్ణంరాజులు తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలో కాళ్ల, పెదఅమిరం గ్రామాల్లో ప్రజల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కె.కిషోర్ కుమార్, డి ఎల్ డి ఓ అప్పారావు, ఏ డి ఏ శ్రీనివాస్, జవ్వాది సత్యనారాయణ, బిరుదుగడ్డ రమేష్, గంటా బాలు, మాదాసు అబ్బులు, షణ్ముఖ వడ్డి కాసులు, గనిశెట్టి పుండరీకాక్షుడు, కృపావరం, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



చినఅమిరంలో సర్టిఫికేట్లు అందిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



బాలేపల్లిలో ధ్రువపత్రాలు అందిస్తున్న దృశ్యం



పాలకోడేరులో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఆర్డీఓ దాసిరాజు

కుమార్తె కనిపించడం లేదని ఫిర్యాదు

పాలకోడేరు: తమ కుమార్తె కనిపించడం లేదని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు. శృంగవృక్షం గ్రామానికి చెందిన యువతి ఇంటర్ మొదటి సంవత్సరం చదివి ఇంటి వద్దనే ఉంటోంది. ఈ నెల 3వ తేదీ సోమవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో వాష్‌రూంకి వెళ్లి తిరిగి రాలేదని తండ్రి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. మత్స్య పురి పాలెం కు చెందిన వ్యక్తిపై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులో తండ్రి పేర్కొన్నారని ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

పాలకోడేరు: మండలంలోని మోగల్లు గ్రామంలో మంగళవారం పాలకోడేరు పోలీసులు పేకాట శిబిరంపై దాడులు చేశారు. మోగల్లు శివారు ప్రాంతంలో రాత్రి పేకాట ఆడుతుండగా ఎస్సై నాళం శ్రీనివాసరావు తన సిబ్బందితో దాడి చేసి ఆరుగుర్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి 4మోటార్ బైక్‌లు, 1100 నగదును స్వాధీనపరుచుకున్నామన్నారు. వీరిని కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

ఎండీయూ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలి

పాలకోడేరు: ఎండీయూ వాహనాల నిర్వహకుల సమస్యలను పరిష్కరించాలని పాలకోడేరు మండల ఎండీయూ వాహనాల సిబ్బంది అధికారులను కోరారు. పాలకోడేరు తహసీల్దార్ కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ ఆర్‌ఐ శేషయ్యకు వాహనాల సిబ్బంది వినతి పత్రాలను అందజేశారు. ఎండీయూ వాహనాల ద్వారా సరకులు పంపిణీ చేసే సమయంలో బియ్యం, పంచదార, ఇతర వస్తువులను అందజేసేటప్పుడు వేరు వేరుగా వేలిముద్రలు వేయించుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. దీనివల్ల సమయం వృథా కావడంతోపాటు ప్రభుత్వ విధానంపై ప్రజల్లో అసహనం చోటుచేసుకుంటుందన్నారు. వినతిపత్రం అందించిన వారిలో వాహన నిర్వాహకులు చింతపల్లి చిన్న వెంకట సత్యనారాయణ (చిన్న) జి. కనకారావు, వై. వెంకటేష్, ఎస్. కామేష్, రామకళ్యాణ్, సందీప్ పాల్గొన్నారు.

అమ్మ ఒడి.. పేదలకు వరం



చినకాపవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నమూనా చెక్ అందిస్తున్న పీవీఎల్

ఆకివీడు: అమ్మ ఒడి పథకం పేదలకు వర లాంటిదని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్శింహరాజు చెప్పారు. అమ్మ ఒడి చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని చినకాపవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీవీఎల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు ధీటుగా మారుస్తున్నామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, ఎంఈఓ ఏ.రవీంద్ర, ఎంపీడీఓ కందుల వాణి, సర్పంచ్ నాతి రెడ్డి అన్నవరం, ఉపసర్పంచ్ పెద్దిట్లు పాల్గొన్నారు. అలాగే ఉండి మండలం మహాదేవపట్నం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం అమ్మ ఒడి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీవీఎల్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు కార్పొరేట్ చదువు అందజేయాలనే ఆశయంతో సీఎం జగన్ పనిచేస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీహరి నారాయణరాజు, వైస్‌ఎంపీపీ గుత్తుల కనక మహాలక్ష్మి, ఉపసర్పంచ్‌ముదునూరి సుబ్బరాజు, మాజీ సర్పంచ్ వేగేశ్న రాంబాబు, నాయకులు కడలి శ్రీనివాస్, బాలం తులసి, పీవీఆర్కే. ఆంజనేయరాజు, పి.సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

బొండాడలో..

కాళ్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అమ్మ ఒడి పథకం పేద విద్యార్థులకు వరం లాంటిదని జెడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజులు తెలిపారు. బొండాడ జిల్లా పరిషత్ హైస్కూల్లో మంగళవారం అమ్మఒడి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉండి ఏఎంసీ మాజీ చైర్మన్ మన్నే నాగరాజు, మన్నే శ్రీనివాస్, ఎంఈఓ కనకరాజు, కందుల హనుమ, పెనుమత్స రంగరాజు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం



చినకాపవరంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు
- చినకాపవరంలో గడపగడపకు మన ప్రభుత్వం

ఆకివీడు: గడప గడపకూ అభివృద్ధి, సంక్షేమం అందజేయాలనే ఆశయంతో సీఎం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగుతోందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్శింహరాజు చెప్పారు. మండలంలోని చినకాపవరం గ్రామంలో మూడవ రోజు మహాలక్ష్మీపురం, దండగర్ర ప్రాంతాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో డ్రెయినేజీ సౌకర్యం కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్శింహరాజు మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల్ని తెలియజేస్తూ, ఇంకేమైనా సంక్షేమ పథకాలు అందకపోతే వెంటనే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందని చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, సర్పంచ్ నాతిరెడ్డి ఆదిలక్ష్మీ అన్నవరం, వానపల్లి భాస్కరరావు, కత్తుల శ్రీను, నందమూరి సత్యవతి, పాలిపిరెడ్డి కనక దుర్గ, నాతిరెడ్డి సుబ్బారావు, కట్రెడ్డి మోహన్, వానపల్లి సాయిబాబు, అన్నెం కృష్ణ, అల్లూరి తమ్మిరాజు, కుర్రెళ్ల పొలు, ఉపసర్పంచ్ పెద్దింట్లు పాల్గొన్నారు.

విప్లవవీరుడు అల్లూరికి ఘన నివాళి



భీమవరంలో అల్లూరి వేషధారణలో చిన్నారులు



జిల్లా పోలీసు కార్యాలయంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా అడిషనల్ ఎస్పీ అల్లూరి వెంకట సుబ్బరాజు



వీవీ గిరి ప్రభుత్వ కళాశాలలో అల్లూరి జయంతి నిర్వహిస్తున్న దృశ్యం



మహాదేవపట్నంలో అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

భీమవరం (ప్రకాశంచౌక్): గత వారంరోజులుగా శ్రీవి జ్ఞానవేదిక, అల్లూరి సీతారామరాజు యువజన సంఘం సమైఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలను అల్లూరి సీతారామరాజు చదువుకున్న భీమవరం లూథరన్ హైస్కూల్లో నిర్వహించారు. స్కూల్ ఇన్‌ఛార్జ్ హెచ్ఎం శామ్యూల్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు 1909లో ఇదే పాఠశాలలో చదువుకున్నారని, అప్పటి ప్రధానోపాధ్యాయులు పెరియా పట్టం అల్లూరి మేధశక్తిని గుర్తించారన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు అల్లూరి వేషధారణలతో అలరించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ గత వారంరోజులుగా పలు పాఠశాలలో విద్యార్థులకు అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రపై పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి అరసవల్లి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పుస్తకాలను పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో అరసవల్లి సుబ్రహ్మణ్యం, ఉండపల్లి రమేష్ నాయుడు, ఉపాధ్యాయులు ప్రసన్న, సునీత తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో..

సాక్షి, భీమవరం: పరిమిత వనరులతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన పోరాటయోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు అని జిల్లా అడిషనల్ ఎస్పీ అల్లూరి వెంకట సుబ్బరాజు కొనియాడారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో అల్లూరి సీతారామ రాజు చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డీపీఓఏఓ రామ్మోహన్, ఆర్‌ఐలు శ్రీకాంత్, వెంకట్రావు పాల్గొన్నారు.

దిరుసుమర్రులో..

భీమవరం అర్బన్: అల్లూరి తెగువను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ అన్నారు. దిరుసుమర్రు గ్రామంలో అల్లూరి సీతారామరాజు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో కేతా వెంకటేశ్వర్లు, పెన్మెత్స అప్పలరాజు, శివరామరాజు పాల్గొన్నారు. అలాగే తాడేరులో జెడ్పీ ఉన్నత పాఠశాలలో అల్లూరి జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీ ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సీతారామ్ ప్రసాద్, గంధం పెదబాబు పాల్గొన్నారు.

వీరవాసరంలో..

వీరవాసరం: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా వీరవాసరం మండలం కొణితివాడ, వీరవాసరం గ్రామాల్లో అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, యరకరాజ హరి బాబు, నాగరాజు వెంకట గోపాలకృష్ణంరాజు, నాగరాజు సత్యనారాయణ రాజు, యరకరాజు పెదబాబు పాల్గొన్నారు.

దేశం కోసం ప్రాణత్యాగం చేసిన విప్లవ వీరుడు అల్లూరి

పాలకోడేరు:దేశ స్వాతంత్ర్యం కోసం తెల్ల దొరలతో పోరాడి చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు మనవాడు కావటం, మన ప్రాంతం వాడు కావటం మన అదృష్టం అని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు అన్నారు. అల్లూరి సీతారామరాజు 125 వ జయంతి సందర్భంగా మంగళవారం, అల్లూరి స్వగ్రామమైన మోగల్లు, మండల కేంద్రమైన పాలకోడేరు గ్రామాల్లో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మంతెన రామరాజు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం మండల అధ్యక్షుడు పెన్మత్స వెంకటరాజు, మంతెన బాపిరాజు, పెన్మత్స నాగ రామకృష్ణరాజు, పంపన శ్రీను, దెందుకూరి వెంకటరాజు, ఎంపీటీసీలు కాటూరి శాంతకుమారి, పెన్మత్స వెంకటలక్ష్మి, శివకోడు హనుమంతరావు, జాలే సునీత, కోనాల ప్రకాష్, బలే చిట్టిబాబు, చిల్లా రత్నరాజు, గోడి భూషణం, మద్దుల మౌళి, కొత్రకూటికొండ, పేరిచర్ల కనకరాజు, పాలా రాధాకృష్ణ, నడింపల్లిబుజ్జి, అంగరాజు సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

యువశక్తి దేశభక్తికి అంకితం కావాలి

ఆకివీడు: యువ శక్తి దేశ భక్తికి అంకితం కావాలని పలువురు లయన్స్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. మండలంలోని చిన కాపవరం గ్రామంలోని దండగర్ర వద్ద అల్లూరి సీతా రామరాజు విగ్రహానికి డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్శింహరాజు పూలమాలవేసి నివాళులర్పించారు.

అల్లూరికి ఘన నివాళి

కాళ్ల: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. దీంట్లో భాగంగా ఆయా గ్రామాల్లో ఉన్న అల్లూరి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండలంలో జక్కరం, పెద అమీరం, కాళ్లకూరు, ఏలూరుపాడు, కలవపూడి, కొలనపల్లి గ్రామాల్లో ఉన్న అల్లూరి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లుర్పించారు. ఆయా కార్యక్రమాల్లో క్షత్రియ గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి ఆశయాల్ని నెరవేర్చాలి

ఆకివీడు: విప్లవ జ్యోతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆశయాల్ని ప్రతీ ఒక్కరూ ఆచరించాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్శింహారాజు పిలుపునిచ్చారు. ఉండి మండలంలోని మహాదేవపట్టణం గ్రామంలోని అల్లూరి విగ్రహానికి మంగళవారం పూలమాల వేసి జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

యండగండిలో..

ఉండి మండలం యండగండి గ్రామంలోని శాఖా గ్రంథాలయంలో అల్లూరి జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కోఆపరేటివ్ బ్యాంక్ కార్యదర్శి సీ.హెచ్.రవికుమార్ అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా అల్లూరి ఆనాడే నిలిచారని, పోరాడారని పేర్కొన్నారు. గ్రంథ పాలకులు ఎన్‌సీహెచ్.రామకృష్ణ, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు వేగేశ్న సత్యరాజ్, విద్యార్థులు, రీడర్స్ పాల్గొన్నారు.